క్లుప్తంగా

అభివృద్ధిలో భాగస్వాములు కావాలి



తోట్లవల్లూరు: ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తూ గ్రామాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని మండల పరిషత్ అధ్యక్షురాలు ఈడ్పుగంటి రాజామణి సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం మంగళవారం వాడీవేడిగా జరిగింది. ప్రభుత్వ శాఖల వారీగా సమీక్ష జరిగింది. పలు అంశాలపై అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన సర్పంచ్‌లు పెనమకూరి నరశింహాశర్మ, పెనుమత్స రాధిక, మూడే శివశంకర్, వీరంకి రమాదేవి అధికారులను నిలదీశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజలకు సక్రమంగా చేరటంతో పాటు వాటిపై ప్రజలకు మరింత అవగాహన కలిగించాల్సిన బాధ్యత అధికారులేదనని నరశింహాశర్మ సూచించారు. అధికారులు సక్రమంగా పనిచేయకుండా ప్రభుత్వంపై నిందలు మోపే విధంగా వ్యవహరించటం సరికాదన్నారు. టీడీపీ సభ్యుల వ్యవహార శైలిపై వైస్ ఎంపీపీ కళ్లం శివారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. జెడ్పీటీసీ సభ్యుడు జొన్నల రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి ముందుకు సాగాలని సూచించారు. ఎంపీడీఓ తుంగల స్వర్ణలత, తహసీల్దార్ కుసుమ కుమారి, వైస్ ఎంపీపీలు కళ్లం శివారెడ్డి, మెల్లంపల్లి వెంకటేశ్వరరావు, పీహెచ్‌సీ వైద్యాధికారి సాయిప్రసన్న, పీఆర్, హౌసింగ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈలు రాఘవరావు, భవానీప్రసాద్, వెంకటేశ్వరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వాలీబాల్ కిట్ల పంపిణీ

కైకలూరు: తపన ఫౌండేషన్ అధినేత గారపాటి సీతారామాంజనేయ చౌదరి ఆర్థిక సాయంతో వాలీబాల్ కిట్లును మంగళవారం పంపిణీ చేశారు. నియోజకవర్గంలో కొవ్వాడలంక, చింతపాడు, నుచ్చుమిల్లి, కాకతీయ నగర్, ఆనంద్‌రావుపేట, ఆచవరం, మండవల్లి, సింగనపూడి గ్రామాల్లో క్రీడాకారులకు ఏలూరు జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు కీర్తి వెంకట్ రామ్ ప్రసాద్ కిట్లను అందజేశారు. రవి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నగరపాటి సత్యనారాయణ, బీజేపీ మండవల్లి మండల అధ్యక్షుడు సమయం ఏసుబాబు, ప్రధాన కార్యదర్శి తనంకి సాయి, తపన ఫౌండేషన్ మండవల్లి మండల ప్రతినిధి బండి దివాకర్ ఆనందబాబు పాల్గొన్నారు.

ఇత్తడి గంట బహూకరణ

జమీదగ్గుమిల్లి(పామర్రు): మండల పరిధిలోని జమీదగ్గుమిల్లి గ్రామంలోని జెడ్పీ హైస్కూల్‌కు ఇత్తడి గంటను దాత మంగళవారం బహూకరించారు. హైస్కూల్ రిటైర్డు వాచ్‌మెన్ పోతార్లంక రఘుపతి తాను పనిచేసి పాఠశాలకు సుమారు 7 కేజీల బరువుగల ఇత్తడి గంటను హెచ్ఎం తంగిరాల శుభాను ప్రసాద్‌కు అందజేశారు. రాజులపాటి సాంబశివరావు, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులుపాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

మండవల్లి: జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఆధ్వర్యంలో చైర్మన్, సీఈఓ ఆదేశానుసారం నాబార్డు సౌజన్యంతో డిజిటల్ ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమం మండవల్లి, లింగాల సొసైటీల్లో మంగళవారం నిర్వహించారు. బ్రాంచ్ మేనేజర్ సత్యనారాయణ, సొసైటీ అధ్యక్షుడు బి.గోకర్ణయాదవ్, జి.రామ్మోహనరావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

గుడివాడ టౌన్(నందివాడ): ప్రజలు పొదుపు చేసుకునే సొమ్ముకు సహకార బ్యాంకులు భద్రత కల్పిస్తాయని కుదరవల్లి సహకార బ్యాంక్ అధ్యక్షుడు గొర్ల శంకరరావు అన్నారు. మంగళవారం నందివాడ మండలం కుదరవల్లి గ్రామంలో సహకార బ్యాంకుల పనితీరు, లాభాలు, ఇతర అంశాలపై ఏర్పాటు చేసిన జాతాను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో బ్యాంక్ సెక్రటరి కనుమూరి మోహన గాంధి, బ్యాంక్ ఉద్యోగులు, సర్పంచ్ వసంతల సత్యవతి, ఎంపీటీసీ చైతన్యజ్యోతి, వైఎస్సార్ సీపీ నాయకులు గుజ్జుల లాజరు, కళాజాత సిబ్బంది పాల్గొన్నారు.

గ్రంథాలయం తనిఖీ

పామర్రు: పామర్రులోని గ్రేడ్‌-2 గ్రంథాలయాన్ని ఉమ్మడి కృష్ణా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ జమల పూర్ణమ్మ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రంథాలయాలలో రికార్డుల నిర్వహణను, నిల్వ ఉన్న పుస్తకాలను ఆన్‌లైన్ విధానాన్ని వారోత్సవాల నిర్వహణను పరిశీలించారు. స్థానిక ముఖ్యనేతలను హెచ్ఎంలను, ఉపాధ్యాయులను ఆహ్వానించాలని సూచించారు. గ్రంథాలయసంస్థ కార్యదర్శి ఎంపీడీటీ నగేష్, గ్రంథాలయ అధికారిణి ఎం.ఝాన్సీరాణి తదితరులు పాల్గొన్నారు.

చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంచుకోవాలి

పెదపూడి(మొవ్వ): డయాబెటిక్ పేషెంట్‌లు రక్తంలో చెక్కర స్థాయిని ఎల్లప్పుడు నియంత్రణలో ఉంచుకోవాలని, జీవన శైలితో పాటు ఆహార విషయంలో శ్రద్ధ వహించాలని మొవ్వ వైద్యాధికారి డాక్టర్ నిహారిక సూచించారు. వరల్డ్ డయాబెటిక్ డేను మొవ్వ మండలం పెదపూడిలోని సబ్ సెంటర్‌లో కూచిపూడి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆరోగ్య సిబ్బంది రోగులకు డయాబెటిక్ పరీక్షలు చేశారు. రోగులకు కూచిపూడి రోటరీ క్లబ్ అధ్యక్ష కార్యదర్శిలు కే రామాంజనేయులు, వీ రవిబాబు, సభ్యులు పాగోలు రమేష్ బాబు, వెంకటేశ్వరరావు, మద్దాల కామేశ్వరరావు పండ్లు పంపిణీ చేశారు. మరొకరు బిస్కెట్లు, పెన్నులు, పెన్సిళ్ల పంపిణీ చేశారు.

సంక్షేమ పాలనకు జగన్ మళ్లీ సీఎం కావాలి

- 'ఏపీకి జగనే ఎందుకు కావాలి' కార్యక్రమం
- ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే



ఆలపాడు పంచాయతీ వద్ద బోర్డును ఆవిష్కరించిన ఎమ్మెల్యే డీఎన్నార్, ఎమ్మెల్సీ జయమంగళ

కైకలూరు: సీఎం వైఎస్ జగన్ ప్రవేశ పెట్టిన ప్రజా సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలు సైతం ఆదర్శంగా తీసుకుని అమలు చేస్తున్నాయని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్), ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ అన్నారు. ఆలపాడు గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ (ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే) కార్యక్రమం మంగళవారం అట్టహాసంగా నిర్వహించారు. గ్రామంలో జరిగిన సంక్షేమ కార్యక్రమాలు బోర్డులు, పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆలపాడు గ్రామంలో రూ.17.12 కోట్లు, డీబీటీ, నాన్ డీబీటీలో లబ్ధి జరిగిందన్నారు. ఎమ్మెల్సీ జయమంగళ మాట్లాడుతూ ప్రజలంతా వైఎస్ జగనే ముఖ్యమంత్రి కావాలని కోరుతున్నట్లు చెప్పారు. అఖండ మెజారిటీతో విజయం అందించాలని కోరారు. ఎంపీపీ అడవి కృష్ణ, పార్టీ నాయకులు సయ్యపురాజు గుర్రాజు, వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు భట్రాజు శివాజీ, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు చెరుకువాడ బలరామరాజు, సర్పంచ్ కొప్పుల కృష్ణకుమారి, ఎంపీటీసీ నల్లగచ్చు బాబులు, పీఏసీఎస్ అధ్యక్షుడు పడమటి శేషావతారం, ఉపసర్పంచ్ సలాది జ్యోతి, వార్డు సభ్యులు మీరా, నాయకులు శాఖమూరి రాజా, సలాది వెంకన్న, సలాది నగేష్, సుందర శ్రీను, విజయబాబు, అంబేడ్కర్, ముివ్వా నాగబాబు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి రవికిరణ్, వలంటీర్లు పాల్గొన్నారు.

జుజ్జువరం(పామర్రు): సంక్షేమ పాలన కావాలంటే జగన్‌మోహన్‌రెడ్డిని మరలా ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని పామర్రు ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్ అన్నారు. మండలంలోని జుజ్జువరం గ్రామంలో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే అన్ని కార్యక్రమానికి మంగళవారం ప్రారంభించారు. గ్రామానికి సీఎం జగన్ ప్రభుత్వం అందజేసిన సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనుల బోర్డును ఆవిష్కరించారు. పార్టీ జెండాను ఎగురవేశారు. వైస్ ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు, ఉపసర్పంచ్ బెల్లంకొండ రామ్మోహన్‌రావు, నాయకులు కాకర్ల వెంకటేశ్వరరావు, ఎం సురేష్‌రెడ్డి, ఎండీ హస్మతుల్లా, పుట్టి కిషోర్, కొలుసు కోటేశ్వరరావు, కుర్చేటి ఆంజనేయులు కొలుసు ప్రసాద్, జీ ఆంజనేయరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గుడివాడరూరల్: మండల పరిధిలోని రామనపూడి సచివాలయం వద్ద 'ఏపీకి జగనన్నే ఎందుకు కావాలి' అనే కార్యక్రమాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులతో కలసి మంగళవారం నిర్వహించారు. ఎంపీపీ గద్దే పుష్పరాణి మాట్లాడుతూ రామనపూడి సచివాలయం పరిధిలోని ఇప్పటి వరకు 6878మంది రూ.20,52,15,900కోట్లు ప్రత్యక్ష ప్రయోజన బదిలీ (డీబీటీ) కింద లబ్ధిపొందారని, మరో 2725 మంది రూ.8,36,45,911 కోట్లు పరోక్ష ప్రయోజనాలు (నాన్ డీబీటీ) లబ్ధిపొందారని, మొత్తం రూ.28,88,61,811కోట్లు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని స్పష్టం చేశారు. పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి వచ్చే ఎన్నికల్లో మరోసారి అవకాశం కల్పిస్తే ఇంతకు మించి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తారని ఎంపీపీ పేర్కొన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు గోళ్ల రామకృష్ణ, మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు మట్టా జాన్‌విక్టర్ మాట్లాడారు. గ్రామ సర్పంచ్ మీగడ మురళీధర్, వైస్ ఎంపీపీ భట్టు నాగమల్లేశ్వరి, మార్కెట్‌యార్డ్ డైరెక్టర్ చుక్కా నాగలక్ష్మి, మండల సచివాలయాల కన్వీనర్ కారే జోసఫ్, ఎంపీడీవో అనగాని వెంకటరమణ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ అట్లూరి వెంకటేశ్వరరావు, ఈవోపీఆర్డీ దేవరపల్లి వెంకటేశ్వరరావు, వైఎస్సార్ సీపీ నాయకులు గద్దే వెంకటరామాంజనేయులు(రాము), వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మండవల్లి: మండలంలోని పుట్లచెరువులో 'ఏపీకి జగనే ఎందుకు కావాలి' కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) తనయుడు వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ నేత దూలం వీర ఆది వినయ్‌కుమార్ పార్టీ మండల అధ్యక్షుడు గుమ్మడి వెంకటేశ్వరరావుతో కలిసి పాల్గొన్నారు. సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. పార్టీ జెండా ఎగురవేశారు. సర్పంచ్ గురుగుబెల్లి వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ అగస్టీ ఆదివిష్ణు, బీసీ నాయకులు చేబోయిన వీర్రాజు, బలగం జగన్నాథరావు, పాల్గొన్నారు.

కాజ(మొవ్వ): 'ఏపీకి జగనే ఎందుకు కావాలి' అనే కార్యక్రమాన్ని మొవ్వ మండలం కాజ-2 సచివాలయ పరిధిలో మంగళవారం నిర్వహించారు. సంక్షేమ పథకాల అమలు, సచివాలయ పరిధిలోని ప్రజలకు ఏ మేరకు లబ్ధిచేకూరిందో ఎంపీపీ కొండేటి ఇందిర వివరించారు. ఇప్పటికే కాజ సచివాలయం-2 పరిధిలో ఇప్పటి వరకు రూ.25,69,22,855 పలు పథకాల ద్వారా ప్రజలకు అందించనట్లు మండల సచివాలయాల కన్వీనర్ సమ్మెట ఆంజనేయులు పేర్కొన్నారు. గ్రామ సర్పంచ్ కొడాలి భవాని, ఎంపీటీసీ పేకేటి వెంకట లక్ష్మి, యల్లమల్లి కుటుంబరావు, ఉపసర్పంచ్ మంద శ్రీనివాసరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు రాజులపాటి రాఘవరావు, మండల సచివాలయాల కన్వీనర్ సమ్మెట ఆంజనేయులు, ఆర్‌బీకే చైర్మన్ పేకేటి, గ్రామ పంచాయతీ సభ్యులు, నాయకులు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

పెదపారుపూడి: స్థానిక సచివాలయం వద్ద మంగళవారం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. వైస్ఎంపీపీ పానుగుమాటి రజిని, ఎంపీటీసీలు సర్పంచ్‌లు, సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. ఎంపీడీవో సీతామహాలక్ష్మి, మండల కన్వీనర్ గోళ్ళ సోమేశ్వరరావు, మండల సచివాలయా కన్వీనర్ జాజుల చిన్నారి. ఎంపీటీసీ జాజుల శ్రీనివాసరావు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు పుణుకొల్లు శివరామప్రసాద్, పాతూరి రమేష్ పాల్గొన్నారు.

తోట్లవల్లూరు: మండలంలోని చాగంటిపాడులో పల్లెకుపోదాం, 'ఏపీకి జగనన్న ఎందుకు కావాలి' కార్యక్రమాలను మంగళవారం నిర్వహించారు. గ్రామ సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాల బోర్డును గ్రామ ఉప సర్పంచ్ మర్రెడ్డి శేషిరెడ్డి, రాష్ట్ర ఆర్డీసీ డైరెక్టర్ మర్రెడ్డి శిల్పారెడ్డితో కలిసి వెంకటేశ్వరరెడ్డి ఆవిష్కరించారు. పార్టీ జెండాను ఎగురవేసి, రాష్ట్రానికి సీఎం జగన్ పాలన ఎందుకు అవసరమో నాయకులు వివరించారు. కళ్లం వెంకటేశ్వరరెడ్డి, వైస్ ఎంపీపీ కళ్లం శివారెడ్డి, పంచాయతీరాజ్ విభాగం జిల్లా కన్వీనర్ మోర్ల రామచంద్రరావు, డీసీఎంఎస్ డైరెక్టర్ కిలారం శ్రీనివాసరావు, మండల సచివాయల కన్వీనర్ నడకుదురు రాజేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

జగనన్‌తోనే సంక్షేమ ఫలాలు

ముదినేపల్లి రూరల్ : రాష్ట్రంలోని పేదలందరికీ సంక్షేమ ఫలాలు సీఎం జగనన్నతోనే సాధ్యమని ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ నాయకుడు దూలం వీర శ్యాంఫణి కుమార్ అన్నారు. ముదినేపల్లి మండలం బొమ్మినంపాడులో ఏపీకి జగనన్నే ఎందుకు కావాలి కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. సచివాలయం వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో ఎంపీపీ, శ్యాంఫణికుమార్ మాట్లాడారు. జగనన్నను మరోసారి ఆశీర్వదించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. తొలుత పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. జెడ్పీటీసీ సభ్యురాలు ఈడే వెంకటేశ్వరమ్మ, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, వైస్ ఎంపీపీలు చొప్పర్ల సునీత, రాచూరి రాధా, ఎంపీటీసీ సభ్యురాలు దాసరి అరుణకుమారి, సొసైటీ అధ్యక్షుడు యర్రా శ్రీరాములు, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

జగనన్నకు అండగా నిలుద్దాం..

పమిడిముక్కల: చరిత్రలో ఎన్నడూ ఎరుగని విప్లవాత్మక పాలన అందిస్తున్న జగనన్నకు మనమంతా అండగా నిలవాలని జెడ్పీటీసీ సభ్యురాలు యేనుగ వెంకట రమణకుమారి పిలుపునిచ్చారు. మండలంలోని అలీనకీపాలెంలో సచివాలయం వద్ద మంగళవారం ఏపీకి జగనన్న ఎందుకు కావాలి, పల్లెకు పోదాం కార్యక్రమాన్ని నిర్వహించారు. సంక్షేమ పథకాల శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సభలో రమణకుమారి మాట్లాడుతూ గ్రామంలో రూ.10 కోట్లతో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలుచేసినట్లుతెలిపారు. పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎంపీడీఓ విశల్‌పాల్, మండల పార్టీ అధ్యక్షుడు యలమంచిలి గణేష్, రాష్ట్ర రెడ్డిక కార్పొరేషన్ డైరెక్టర్ కంభపు రాంబాబు, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ శొంఠి వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ కొడమంచిలి మహేష్, ఎంపీటీసీ సజ్జాద్ అలీ, కోఆప్షన్ సభ్యులు దియానత్ అలీ, మండల సచివాలయాల కన్వీనర్ పరసా జగన్ పాల్గొన్నారు.

ప్రణాళికాబద్ధంగా విద్యను అభ్యసించాలి

జిల్లా జడ్జి సుబ్రహ్మణ్యం



ప్రసంగిస్తున్న న్యాయమూర్తి సుబ్రహ్మణ్యం

గుడివాడ టౌన్: విద్యార్థులు విద్యాభ్యాసాన్ని ప్రణాళికాబద్ధంగా అభ్యసించాలని 11వ అదనపు జిల్లా జడ్జి జి.సుబ్రహ్మణ్యం అన్నారు. స్థానిక ఏజీకే హైస్కూల్‌లో మంగళవారం మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలల దినోత్సవం నవంబర్ 14వ తేదీన నిర్వహించడానికి కారణం భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ పుట్టిన రోజు కావడం అన్నారు. దేశానికి నెహ్రూ తొలి ప్రధానే కాకుండా పంచవర్ష ప్రణాళిక రూపొందించి దేశాభివృద్ధికి మార్గం సుగమమం చేశారన్నారు. విద్య అనేది ఒక ఆస్తి అని అది పంచినకొద్దీ పెరుగుతుందని, దొంగలు దోచుకోలేనిది, అన్నదమ్ముల ఆస్తి పంపకాల్లో వాటా అడగనిది, ప్రభుత్వ అవసరాలకు తీసుకోలేనిది విద్య ఒక్కటేనన్నారు. విద్యార్థులు కష్టపడి ఇష్టంగా విద్యనభ్యసించాలన్నారు. ఇష్టంగా చేసేపనిలో కష్టం తెలియదని ఆ విధంగా చదివితే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని అన్నారు. అప్పుడు దేశ భద్రత , దేశ భవిష్యత్‌పై పూర్తి అవగాహన వస్తుందని తద్వారా దేశభక్తిని పెంపొందించుకుని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని విద్యార్థులకు సూచించారు. టూటౌన్ సీఐ తులసీధర్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు టి. శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు సీహెచ్ కుటుంబరావు, న్యాయవాదులు సీహెచ్ రాజేంద్రప్రసాద్, లక్ష్మీ సౌమ్య, సౌదామణి, నాగేంద్రమణి, పాఠశాల హెచ్ఎం నర్సమాంబ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జగనన్ననే మళ్లీ కోరుకుంటున్న జనం



చినతాడినాడలో అభివృద్ధి పత్రాలను అందిస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్, ఎమెల్సీ జయమంగళ

కలిదిండి: ప్రతి గ్రామంలోనూ జగనన్ననే అందరూ తిరిగి కోరుకుంటున్నారని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్), ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ చెప్పారు. ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో చినతాడినాడ గ్రామంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. గ్రామంలో ఇప్పటి వరకు ప్రజలకు చేకూరిన లబ్ధితో రూపొందించిన బోర్డులను ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సయ్యపురాజు గుర్రాజు, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ నంబూరి శ్రీదేవి, పార్టీ మండల అధ్యక్షుడు తిరుమాని రమేష్, సర్పంచ్ గండికోట ఏసుబాబు, ఉప సర్పంచ్ యాళ్ల స్టీవెన్‌సన్, డాక్టర్ జాన్ విక్టర్, సీనియర్ నాయకులు కొల్లాటి సత్యనారాయణ, పామర్తి సత్యనారాయణ, మసిముక్కల వెంకటేశ్వరరావు, రేవు నరసింహారావు, మేకా హరికృష్ణ, యాళ్ల సువర్ణరాజు, శీలం ప్రసాద్, పత్తె నాగరాజు పాల్గొన్నారు.

గుడ్లవల్లేరు: పల్లెకు పోదాం కార్యక్రమాన్ని కొత్తవరం, శేరీ దగ్గుమిల్లిలో మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వివిధ సంక్షేమ పథకాల వలన లబ్ధి పొందిన లబ్ధిదారులకు అవగాహనా సదస్సులను వైఎస్సార్ సీపీ రాష్ట్ర నాయకుడు దుక్కిపాటి శశిభూషణ్ నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ స్టేడియం వైస్ చైర్మన్ పాలేటి చంటి, కేడీసీసీ జిల్లా డైరెక్టర్ పడమటి సుజాత, ఎంపీడీఓ డి.శ్రీనివాస్, తహసీల్దార్ అబ్దుల్ రెహ్మాన్ మస్తానా, ఎంపీపీ కొడాలి సురేష్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు శాయన రవి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట ప్రోలు నాగు, ఈఓపీఆర్డీ వి.దిలీప్‌కుమార్, వ్యవసాయ సలహా కమిటీ జిల్లా డైరెక్టర్ పెన్నేరు ప్రభాకరరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు శేషం గోపి, సర్పంచులు కటికల జ్యోతిలత పాల్గొన్నారు.

పెదపారుపూడి: స్థానికంగా వైఎస్సార్ సీపీ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో పల్లెకు పోదాం (పల్లె నిద్ర) కార్యక్రమాన్ని మంగళవారం రాత్రి నిర్వహించారు. తొలుత పార్టీ నాయకులు పార్టీ జెండాను ఎగుర వేశారు. మండల కన్వీనర్ గోళ్ళ సోమేశ్వరరావు, వైస్ ఎంపీపీ పానుగుమాటి రజిని, ఎంపీటీసీ జాజుల శ్రీనివాసరావు, పామర్రు మార్కెట్ యార్డు డైరక్టర్ చీకుర్తి వరప్రసాద్, సచివాలయా మండల కన్వీనర్ జాజుల చిన్నారి, సర్పంచ్‌లు పుణుకొల్లు శివరామప్రసాద్, పాతూరి రమేష్, నాగదేశి సుబ్రహ్మణ్యం, నాయకులు శాయల వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

గ్రంథ పఠనంతో భవిష్యత్తు బాగు



గుడివాడలో గులాబ్‌చంద్ గ్రంథాలయంలో..

పామర్రు: గుడివాడ, పామర్రు, కైకలూరు నియోజకవర్గాల్లోని గంథ్రాలయాల్లో మంగళవారం గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని గ్రంథాలయాల్లో పలు కార్యక్రమాలు నిర్వహించారు. గ్రంథ పఠనం వల్ల బంగారు భవిష్యత్తు ఉంటుందని వక్తలు పేర్కొన్నారు. పామర్రులో ద్వితీయ శ్రేణి శాఖ గ్రంథాలయంలో వారోత్సవాలను పామర్రు ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్ ప్రారంభించారు. గ్రంథాలయ రూపకర్త , నెహ్రూ చిత్ర పటాలకు నివాళులర్పించారు. వైస్ ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు, మండల ఆర్బీకే అధ్యక్షుడు ఆరుమళ్ల శ్రీనాథ్‌రెడ్డి గ్రంథాలయ అధికారి ఎం.ఝాన్సీ రాణి, స్థానిక హైస్కూల్ ఉపాధ్యాయులు కె.కేటేశ్వరరావు, రిటైర్డు ఏఈవో జె. సాయిబాబు, ప్రాథమిక పాఠశాలహెచ్ఎం ఎస్‌రాజబాబు, భవిత కేంద్రం ఐఈఆర్టీ మరియన్న ,గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

జమీగొల్వేపల్లి గ్రామంలోని శాఖ గ్రంథాలయంలో వారోత్సవాలనుఘనంగా ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ ఆర్ శాంతకుమారి, ఎంపీటీసీ వై.అరవింద్‌లు పాల్గొన్నారు. నవీన పాఠశాలలైన గ్రంథాలయాలను అందరూ ఉపయోగించుకోవాలన్నారు. గుమ్మడి ఉషా దేవి, వి.వెంకట ధర్మారావు, గ్రంథాలయ అధికారి వి.నాగ సురేష్‌లు పాల్గొన్నారు.

పమిడిముక్కల: అగినపర్రు శాఖా గ్రంథాలయంలో మంగళవారం వారోత్సవాలను మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు యలమంచిలి గణేష్, సర్పంచ్ కోట మణిరాజుతో కలిసి ప్రారంభించారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. నెహ్రూ, అయ్యంకి చిత్రపటాలకు నివాళులర్పించారు. గ్రంథపాలకుడు బి.లావణ్య, ఉపాధ్యాయులు రవిబాబు, చిట్టిబాబు, శివకుమార్, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు. పమిడిముక్కల, కపిలేశ్వరపురం, పెనుమత్స, గురజాడ, మేడూరుశాఖా గ్రంథాలయాల్లో గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభం, బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

మొవ్వ: మొవ్వలోని శాఖా గ్రంథాలయంలో చిన్నారులకు విచిత్ర వేషధారణ పోటీలు నిర్విహించారు. మందుగా గ్రామ సర్పంచ్ తూము పూర్ణచంద్రరావు జాతీయ పతాకాన్ని ఆవిస్కరించారు. అనంతరం అంగన్‌వాడీ చిన్నారులకు, 1 నుంచి 3వ తరగతి లోపు చిన్నారులకు నిర్వహించిని విచిత్ర వేషధారణ పోటీలు ఆకట్టుకున్నాయి. గ్రంథాలయాధికారి టి.కృష్ణకుమారి ఆధ్వర్యంలో నిర్వహించగా అంగన్‌వాడీ కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గుడివాడ టౌన్: స్థానిక షా గులాబ్ చంద్ ప్రథమ శ్రేణి గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ వంటి మహనీయులు గ్రంథాలయాలనే ఆధారంగా చేసుకుని ఉన్నత స్థితికి చేరారన్నారు. చిన్నారులకు విశేష వేషధారణ పోటీలు నిర్వహించారు. గ్రంథాలయ అధికారి బేరం వెంకట రమణ, జేసీస్ క్లబ్ పూర్వ అధ్యక్షుడు ఉరిటి రామారావు, అవిర్నేని వెంకటేశ్వరరావు, డీఆర్‌బీ ప్రసాద్, ప్రవల్లిక, ఆశాజ్యోతి తదితరులు పాల్గొన్నారు. స్థానిక రాజేంద్రనగర్ శాఖా గ్రంథాలయంలో వారోత్సవాలు నిర్వహించారు. వైఎస్సార్ సీపీ వార్డు ఇన్‌చార్జ్‌లు జోగా నాగేశ్వరరావు, దుద్దు చిన్నా, అర్జా ప్రసాదు, కోన రామారావు, ఎ. తిరుమలరావు, గ్రంథాలయ అధికారిణి పి.శాంతి తదితరులు పాల్గొన్నారు. స్థానిక ఏఎన్నార్ కళాశాలలో గ్రంథాలయ వారోత్సవాలను ప్రిన్సిపాల్ పీజేఎస్ కుమార్ ప్రారంభించారు. కరస్పాండెంట్ కేవీఎస్ అప్పారావు, గ్రంథాలయ అధికారిణి బీఎస్ఎస్ పద్మజ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. నందివాడ మండలం తమిరిశ శాఖా గ్రంథాలయంలో వారోత్సవాలను జాజుల తాతారావు, గ్రామ సర్పంచ్ తప్పిట ధనలక్ష్మి ప్రారంభించారు. జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పించారు. బ్రోచర్‌లను ఆవిష్కరించారు. డాక్టర్ ఎ.మాధవి, గ్రంథాలయ ఇన్‌చార్జ్ యు. శివకుమార్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు. నందివాడ శాఖా గ్రంథాలయంలో వారోత్సవాలను కో ఆపరేటివ్ బ్యాంక్ పూర్వ అధ్యక్షుడు ఎం.కృష్ణారెడ్డి ప్రారంభించారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. జిల్లా పరిషత్ హైస్కూల్ హెచ్ఎం పి. రవికుమార్, గ్రంథాలయ ఇన్‌చార్జ్ లంకపల్లి జయరాజు పాల్గొన్నారు.

కైకలూరు: స్థానిక శాఖ గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను కై కలూరు సర్పంచ్ దానం మేరీ నవరత్నకుమారి మంగళవారం ప్రారంభించారు. గ్రంథాలయాధికారి కోరుమిల్లి శ్రీనివాసరావు, హైకోర్టు న్యాయవాది రుద్రపాక రత్నారావు, వీపీఏట కల్యాణి, న్యాయవ్యాది చింతపల్లి జయప్రకాష్, కొత్తపేట ఉర్దూ పాఠశాల ఉపాధ్యాయులు మహమ్మద్ ఈసా, షేక్ జహీరా, మహమ్మద్ రిజ్వానా, అష్ఫల్ యాస్మిన్, రమజా, సీహెచ్ సరోజారాయ్, సిబ్బంది లక్ష్మి, వాణి, రాంబాబు పాల్గొన్నారు.

మండవల్లి: మండవల్లి శాఖా గ్రంథాలయంలో వారోత్సవాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. గ్రంథాలయాధికారి షేక్ పర్వీన ఆధ్వర్యంలో సర్పంచ్ మెండా ఝాన్సీ వారోత్సవాలు ప్రారంభించారు. మండవల్లి హైస్కూల్ విద్యార్థులు, లైబ్రరీ అసిస్టెంట్ నాగమల్లేశ్వరరావు, వైఎస్సార్ సీపీ నాయకుడు మెండా సురేష్ పాల్గొన్నారు.

పెదపారుపూడి: మండలంలోని పెదపారుపూడి, వెంట్రప్రగడ గ్రంథాలయాల్లో వారోత్సవాలను మంగళవారం ప్రారంభించారు. పెదపారుపూడి గ్రంథాలయంలో వైఎస్ ఎంపీపీ పానుగుమాటి రజిని, సర్పంచ్ చప్పిడి సమీర జ్యోతి ప్రజ్వలన చేసి వారోత్సవాలను ప్రారంభించారు. గ్రంథాలయాధికారి ఎంఏఎస్ లక్ష్మి పాల్గొన్నారు. వెంట్రప్రగడలో వారోత్సవాలను జెడ్పీ హైస్కూల్ హెచ్ఎం కె. కిషోర్‌బాబు ప్రారంభించారు. రహీం పాల్గొన్నారు.

గుడ్లవల్లేరు: గుడ్లవల్లేరు, అంగలూరు గ్రంథాలయాల్లో వారోత్సవాలను నిర్వహించారు. కొతవరం , డోకిపర్రు గ్రంథాలయాల్లో వారోత్సవాలను నిర్వహించారు. టి.వాణి, పి.వి.వి.పద్మజ ప్రారంభించారు. పీఏసీఎస్ అధ్యక్షుడు దుగ్గిరాల శేషుబాబు, ఉప సర్పంచి త్రిపురనేని సురేష్, పాల్గొన్నారు. అంగలూరులో సర్పంచి రవికుమార్ పాల్గొన్నారు.

ముదినేపల్లి రూరల్ : స్థానిక శాఖా గ్రంథాలయంలో మంగళవారం గ్రంథాలయ వారోత్సవాలను సర్పంచ్ నిమ్మగడ్డ కైకమ్మ మాజీ ప్రధాని నెహ్రూ, గ్రంథాలయ పితామహుడు అయ్యంకి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి వారోత్సవాలకు శ్రీకారం చుట్టారు. గ్రంథాలయాధికారిణి ఎస్ శ్రీదేవి ముదినేపల్లిలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలవిద్యార్థులు వారోత్సవాల్లో పాల్గొ న్నారు. విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించారు. వైఎస్సార్ సీపీ సీనియర్ నేత నిమ్మగడ్డ భిక్షాలు, ఉపాధ్యాయులు గిరిధర్, లక్ష్మీకుమారి, ఎస్వీ సుబ్రహ్మణ్యం, సిబ్బంది పాల్గొన్నారు.

కలిదిండి: స్థానిక శాఖా గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయం వారోత్సవాలను మంగళవారం ఎంపీటీసీలు నీలి సుమన్, చాంద్ బాషా ప్రారంభించారు. అయ్యంకి, నెహ్రూ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రంథాలయాధికారి జె.రమేష్, మండల సాహితీ మిత్రులు అధ్యక్షుడు ఎల్ఆర్ పోలిశెట్టి, గ్రంథాలయం సిబ్బంది పురుషోత్తం పాల్గొన్నారు. కోరుకొల్లులోని గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను సర్పంచ్ బట్టు లీల కనకదుర్గ ఘనంగా ప్రారంభించారు. కార్యక్రమంలో వార్డు మెంబర్ మావిడి సిటీ రాము, నున్న సుబ్రహ్మణ్యం, గ్రంథాలయ అధికారి రాఘవులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవం

పామర్రు: భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని బాలల దినోత్సవంగా మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక అసిసీస్ హైస్కూల్‌లో పలు రకాల ఆటల పోటీలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ వి.సెబాస్టియన్, కరెస్పాండెంట్ మేరీజోసెఫ్, పీఈటీ ఎం. గ్లాడిసన్, శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. స్థానిక హితమ్ హైస్కూల్ ఘంట సాల కళాపీఠం ఆధ్వర్యంలో బాలల దినోత్సవం నిర్వహించారు. ఆటల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ప్రిన్సిపాల్ నందిపాటి హేమంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో కళాపీఠం అధ్యక్షుడు కాటూరి వెంకట మురళీ కృష్ణ, సభ్యులు సాల్మన్ కొల్లాబత్తుల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. స్థానిక ఏఎస్ఎం హైస్కూల్‌లో ప్రిన్సిపాల్ ఏ పూర్ణచంద్రారెడ్డి ఆధ్వర్యంలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు శ్రీమన్నారాయణాచార్యులు పాల్గొన్నారు. మండలంలోని జమీగొల్వేపల్లిలో మానవత సేవా సంస్థ ఆధ్వర్యంలో గ్రామంలో 1-12-1949లో నెహ్రూ బతికి ఉండగా ఏర్పాటు చేసిన నెహ్రూ విగ్రహం వద్ద నెహ్రూజయంతి వేడుక నిర్వహించారు. సంస్థ అధ్యక్షుడు ఐవీఎస్ మనోహర్, రీజియన్ చైర్మన్ పీఎంఎస్ ప్రసాద్, కన్వీనర్ ఎస్.త్రివిక్రమరావు, ప్రతినిధులు కె.లల్లూరామ్ ప్రసాద్, కె. శేషుమణి, ఆర్‌నాని పాల్గొన్నారు. విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఎలకుర్రు గ్రామంలోని కేడీబీ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దివ్యాంగుల పాఠశాలలో బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. నిడుమోలు యూనియన్ బ్యాంక్ మేనేజర్ దుర్గాప్రసాద్ మాట్లాడారు. విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో డీఈఈడ్ స్పెషల్ ఎడ్యుకేషన్ కళాశాల ప్రిన్సిపాల్ పీ ప్రసన్నకుమారి, కేడీబీ ట్రస్టు కేర్ సెంటర్ ప్రిన్సిపాల్ డి.వసుంధర, నిర్వాహకులు కాశీనాథుని నాగేశ్వరరావు పాల్గొన్నారు. అడ్డాడ విద్యార్థులకు వీరపనేని బసవయ్య చౌదరి మెమోరియల్ ట్రస్టు సౌజన్యంతో విద్యోపకరణాలను బహూకరించారు.

పమిడిముక్కల: ఐనపూరు హైస్కూల్‌లో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిపారు. ఈ వేడుకల్లో మేడూరు ఎస్‌బీఐ మేనేజర్ హేమంత్‌కుమార్ నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పించారు. క్రీడా పరికరాలకోసం రూ.5 వేలు హెచ్ఎంకు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. హెచ్ఎం ఎన్ఏకే స్వామి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తోట్లవల్లూరు: నెహ్రూ జయంతి తోట్లవల్లూరులో వాసవీక్లబ్ ఆధ్వర్యాన మంగళవారం ఘనంగా జరిగాయి. వాసవీక్లబ్ అధ్యక్షుడు తమ్మన ఉమామహేశ్వరరావు నెహ్రూ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యదర్శి నంబూరి శివన్నారాయణ, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొత్త శేష శ్రీనివాసరావు, వాసవీ ఆలయ చైర్మన్ తాడికొండ ఉదయ సూర్య సుధాకర్, నాయకులు తాడికొండ కృష్ణకుమార్, తాడికొండ బాలాజీ, నున్న కిరణ్, తమ్మన సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

మండవల్లిలో..

మండవల్లి: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కై కలూరుకు చెందిన మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ పేరిచర్ల రామరాజు ఆర్థిక సాయంతో స్కూల్‌కి ఒక బీరువా, రెండు కుట్టు మెషిన్లు అందజేశారు. సర్పంచ్ మెండా ఝాన్సీ, వైఎస్సార్ సీపీ నాయకుడు ఎం సురేష్, సుధామ ఫౌండేషన్ అధినేత ఎస్ విజయ్‌కుమార్, హెచ్ఎం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గుడివాడ టౌన్: నెహ్రూ జయంతిని పురస్కరించుకుని స్థానిక విశ్వభారతి ఇంగ్లిష్ మీడియం స్కూల్‌లో బాలల దినోత్సవం నిర్వహించారు. చిన్నారులకు ఆటల పోటీలు, విశేష వేషధారణ పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. విశ్వభారతి అధినేత పొట్లూరి శ్రీమన్నారాయణ పాల్గొన్నారు. స్థానిక ఎన్టీఆర్ స్టేడియం వాకర్స్‌క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక బేతవోలు మున్సిపల్ పాటశాలలో విద్యార్థులకు చిత్రలేఖనంలో బహుమతులు అందజేశారు. ఎంఈఓ-1 బాలాజి, ఎంఈఓ-2 విజయ్ , క్లబ్ అధ్యక్షుడు అర్జా ప్రసాదు పాల్గొన్నారు.

కలిదిండి: మండలంలోని చినతాడినాడ గ్రామంలోని పాఠశాలలో మంగళవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంఈఓ పి.ప్రభాకరరావు విద్యార్థులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులకు వ్యాసరచన, ఆటల పోటీలు నిర్వహించి, ప్రతిభ గల విద్యార్థులకు బహుమతులు అందజేశారు. గ్రామ సర్పంచ్ గండిట యేసుబాబు, ప్రధాన ఉపాధ్యాయులు అడపా సుబ్రహ్మణ్యం, స్కూల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. తాడినాడ గ్రామంలోని స్కూల్ విద్యార్థులకు శ్రీ సుగుణ విద్యా సంస్థల అధినేత కె.రాజమణి ఆధ్వర్యంలో ఆటల పోటీలను నిర్వహించారు. విజేతకు బహుమతులు అందజేశారు. సుగణ విద్యా సంస్థల కళాశాల ప్రిన్సిపాల్ టీవీ వెంకటేశ్వరరావు, స్కూల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

- **గుడివాడ టౌన్:** కార్తిక మాసం భక్తుల సౌకర్యార్థం పంచారామాలు అయిన అమరావతి, భీమవరం, పాలకొల్లు, ద్రాక్షారామం, సామర్లకోట క్షేత్రాలకు ప్రతి, శని, ఆదివారాలు ప్రత్యేక బస్సు సౌకర్యం కల్పించినట్టు ఆర్టీసీ డిపో మేనేజర్ డి.రాజేష్‌కుమార్ మంగళవారం తెలిపారు. రాత్రి 11 గంటలకు ఈ బస్సు బయలు దేరుతుందని సూపర్‌లగ్జరీకి రూ. 1,160, అల్ట్రా డీలక్స్‌కు రూ.1,115 వంతున టికెట్ ధర నిర్ణయించామన్నారు. 91771 01904ను సంప్రదించాలని కోరారు.